











మొదటి పేజీ తరువాయి

ప్రవర్తన సరిగాలేదు ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ చూడలేదు. ఇది ఎంతో బాధాకరం మాయని మచ్చ అని ఓం బిర్లా వ్యాఖ్యానించారు. తన సూచనలను గౌరవించి ప్రధాని సభకు రాకుండాకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. స్పీకర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ స్పందించారు. స్పీకర్ వెనుక ప్రధాని దాకుంటున్నారని విమర్శించారు. సభలో మోదీని ఇబ్బంది పెట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధమయ్యాయని స్పీకర్ పేర్కొనడం అబద్ధమనిస్పష్టం చేశారు.

గురువారం లోక్ సభ ప్రారంభం నుంచే గందరగోళం నెలకొంది కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు ప్రధాని మోదీ ఫోటోతో ఉన్న పోస్టర్లను ప్రదర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎంనరవణెరాసిన పుస్తకం ప్రస్తావించారు.

రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలా తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ జరుగుతున్నప్పుడు స్పీకర్ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దళిత బిడ్డ (తెదేపా ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్)ను కాంగ్రెస్ అవమానించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. గురువారం ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ కృష్ణప్రసాద్ సీట్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ సభ్యులు కాగితాలు చించివిసిరేసి అవమానించారని ఆక్షేపించారు. అదేవిధంగా అస్సాంకు చెందిన ఎంపీ (భాజపా ఎంపీ దిలీప్ సైకియా) సభాధ్యక్ష స్థానంలో ఉన్నప్పుడూ కాంగ్రెస్ అదే విధంగా వ్యవహరించిందని ధ్వజమెత్తారు. వారికి అందరూ కలిసి సభా నిర్వహణ బాధ్యతలను అప్పగించారని, కానీ వారు దళిత సమాజం నుంచి వచ్చారన్న కారణంతో కాంగ్రెస్ అవమానించిందని మోదీ దుయ్యబట్టారు.

## గుండెపోటు మరణాలకు నాణ్యతలేని నూనెల వినియోగమే కారణం

**న్యూవిజన్, హైదరాబాద్:** దేశంలో పెరుగుతున్న గుండెపోటు మరణాలకు నాణ్యతలేని వంటనూనెలు వినియోగమే కారణమని ప్రముఖ ఆరోగ్య నిపుణులు పేర్కొన్నారు. న్యూట్రిషన్ లిటరసీ అండ్ ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ ఫుడ్ ఎన్విరాన్‌మెంట్స్ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సంయుక్తంగా నిర్వహించిన జూమ్ మీటింగ్ లో జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్), డబ్ల్యూ హెచ్ఓ, సీఎఫ్‌టీఆర్ఐకి చెందిన శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఎంత నూనె వాడుతున్నాం అనే దానికంటే, ఎలాంటిది వాడుతు న్నామనేదే ప్రధానమని ఎన్ఐఎన్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ భాను ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఏ ఒక్కనూనె అన్నిరకాల పోషకాలను అందించలేదు. ఒక్కో నెల రకం వాడుకోవడం లేదంటే రెండు, మూడు రకాల నూనెలు కలిపి వాడుకోవడంమేలు. చాలా నూనెల్లో ఒమేగా-6 ఎక్కువగా ఉంటుంది. దానికి తగినట్లుగా ఒమేగా-3 లభించే ఆహారాలు, నూనెలను చేర్చుకోకపోతే గుండె జబ్బుల ముప్పు పెరుగుతుంది అని హెచ్చరించారు. చిరు వ్యాపారులకు తక్కువ ధరలో ఆరోగ్యకరమైన నూనెలు అందించడంపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డబ్ల్యూహెచ్ఓ ఆగ్నేయాసియా ప్రాంతీయ కార్యాలయ సలహాదారు డాక్టర్ ఏంజెలా డిసిల్వా సూచించారు. వైద్యులు రోగులకు మందులతోపాటు ఎలాంటి వంట నూనెలు వాడాలో సూచించాలని చండీగఢ్‌లోని పీజీఐ ఎంఈఆర్ ఆచార్యులు, వరల్డ్ ఎన్‌సీడీ ఫెడరేషన్ అధ్యక్షుడు జేఎస్ ఠాకూర్ పేర్కొన్నారు. రైస్‌బ్రాన్ ఆయిల్‌లో ఉండే ఒరిజనోల్‌వంటి పోషకాలు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో దోహదపడతాయని ఐఐసీటీ విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.బి.ఎన్.ప్రసాద్ తెలిపారు. డాక్టర్ సుబ్బారావు సమన్వయ కర్తగా వ్యవహరించిన సమావేశంలో సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్త డాక్టర్ ఉషారాణి, ఎన్ఐఎన్ శాస్త్రవేత్త డాక్టర్ అబ్రహాం ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.





Edited, Printed and Owned by L.Venkateswara Rao, LIC Office Road, D.No. 22-6-47, Kothapet, Tenali. Ph : 226125, Printed at Gayatri Printers, Main Road, Tenali

# సినీ వినోదం

ప్రేక్షకులు ఇప్పుడు సినిమాల్ని ఆస్వాదించే తీరు చాలా మారిపోయింది. హీరోయిజం, యాక్షన్ లాంటి విషయాల్లో సాధారణ విషయాలు బొత్తిగా ఆపడం లేదు. ఏంచేసినా సరే ఇంతకు మంచి అనేట్లుగా ఉండాల్సిందే యానిమల్‌లో హీరో ఒక్కడే ఒంటి చేత్తోవందలాది మంది శత్రువుల్ని ఎడాపెడా నరికి పారేస్తాడు. తెరపై నెత్తుటి వరదపారిస్తాడు. కిల్‌లోనూ అంతే హీరో ఒక్కడే అడ్డంవచ్చిన విలనులందర్ని ఊచకోత కోసేస్తాడు. రైల్లో రుధిర వర్షం కురిపిస్తాడు ఈ స్థాయి హింస ఒక వర్గం ప్రేక్షకులకు అంతగా రుచించక పోవచ్చు కానీ, యాక్షన్ సినీ ప్రియులు మనసారా ఆస్వాదించారు. ఆ చిత్రాలకు వసూళ్ళ వర్షం కురిపించి భారీ విజయాలను తెలుగులో ఈ స్థాయికి ఓవర్ ది బోర్డ్ యాక్షన్ చిత్రాలు అరుదుగానే కనిపించేవి కాని, ఇప్పుడీ ట్రెండ్‌ను తెలుగు చిత్ర సీమ కూడా అనుసరించే ప్రయత్నం చేస్తోంది గేడాది అల్లు అర్జున్ నుంచి వచ్చిన పుష్ప 2 బాక్సాఫీస్ ముందు బుహరీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. అందులో పతాక ఘట్టాల్లో మహాకాళి అవతారంలో బన్నీ విజృంభించిన తీరు, శత్రువుల్ని కత్తితో కండగా చీల్చి చెండాడిన విధానం మాస్ ప్రేక్షకులని విశేషంగా ఆకట్టుకుంది ఆ ఎపిసోడ్ చిత్ర విజయంలో కీలక పాత్ర పోషించింది. అంతకుముందు కథా నాయకుడు ప్రభాస్ సలార్‌తో వెండితెరను ఎరుపెక్కించారు. అందులో కాటేరమ్మ కొడుకులా ప్రభాస్ సృష్టించిన రక్తపాతం చేసిన యాక్షన్ హంగామా యాక్షన్ ప్రియుల్ని మురిపించింది. ఇప్పుడీఈ సినిమాకి కొనసాగింపుగా సలార్2 రావాల్సి ఉంది మరి దాంట్లో ప్రభాస్‌తో ప్రశాంత్ నీల్ ఇకెంతటి రక్తపాతం సృష్టిస్తాడో తెలియాలంటే ఇంకొన్నాలు వేచి చూడాలి. ఇక ప్రభాస్ ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ చేయనున్న సంగతి తెలిసిందే. పవర్ ఫుల్ పోలీసే కథాంశంతో ముస్తాముబు కానున్న ఈ చిత్రం కూడా యానిమల్ తరహాలోనే వైల్డ్ యాక్షన్‌తో నిండి ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా ఈ ఏడాది ద్వితీయార్ధంలో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.

దసరా సినిమాతో తనలోని వైల్డ్ యాక్షన్ కోణాన్ని సినీ ప్రియులకు రుచి చూపించారు. కథానాయకుడు నాని, ఇప్పుడాయన ఇంతకు మించిన హింసాత్మక యాక్షన్ చిత్రాన్ని హిట్ ది థర్డ్‌కేస్ రూపంలో ప్రేక్షకులకు చూపించేందుకు సిద్ధమవుతున్నారు. విజయవంతమైన హిట్ ఫ్రాంచైజీలో భాగంగా వైలెక్ కొలను తెరకెక్కించిన ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లరిది. నాని ఇందులో అర్జున్ సర్కార్ అనే శక్తివంతమైన పోలీస్ పాత్రలో మునుపెన్నడూ చూడని రీతిలో కనిపించనున్నారు. దీంట్లో ఆయన శత్రువుల్ని వేటాడే తీరు, ఈ క్రమంలో సృష్టించే హింస, రక్తపాతం ఏ స్థాయిలో ఉండనున్నాయో ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్లతో అందరికీ అందరికీ అర్థమైంది. ఇందుకు తగ్గట్టుగానే సెన్సార్ బోర్డ్ దీనికి ఏ సర్టిఫికెట్ అందించిన సంగతి తెలిసిందే. చిత్ర బృందం కూడా పిల్లలు, సున్నిత మనస్కుల్ని ఈ సినిమాకి దూరంగా ఉండాలనికోరుతోంది. మరి ఈ చిత్రంలో నానిచేసే హింసాకాండ ఇంకే స్థాయిలో ఉండనుందో తెలియాలంటే కొన్ని రోజులు వేచిచూడక తప్పదు. ఈ సినిమా తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కలయికలో ది ప్యారడైజ్ అనే ఓ భారీ పీరియాడిక్ డ్రామా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ఇది కూడా దసరాకు మించిన వైల్డ్ యాక్షన్‌తోనే సినీ ప్రియుల్ని అలరించనున్నట్లు సమాచారం.

# ఆహారంతో ఆరోగ్యం



సుగంధ ద్రవ్యమైన జాజికాయలో ఆరోగ్యానికి తోడ్పడే సుగుణాలు ఉంటాయి. ఇది రోగ నిరోధక శక్తి పెంచడంతోపాటు, మరెన్నో రుగ్మతలను తగ్గిస్తుంది. కప్పువేడిపాలలో అరటీస్పూన్ తేనే, చిటికెడ్ యాలుకుల పొడి, రెండు చిటికెల జాజికాయ పొడి కలిపి తాగితే రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు కమ్మని నిద్ర పడుతుంది. జాజికాయలో ఉండే మైరిస్టిసిన్, ఎలిమిసిన్, యూజినాల్, సఫ్రోల్ అనే ఎసెన్షియల్ ఆయిల్స్ కీళ్ళ నొప్పులు తగ్గిస్తాయి. ఈ పొడిని పాలతో కలిపి తీసుకోవాలి. జాజికాయ తినడం వల్ల జీర్ణ రసాల ఉత్పత్తి పెరుగుతుంది. దీనిలోని పీచే మలబద్ధకాన్ని తొలగిస్తుంది. కడుపు ఉబ్బరం సమస్యకూడా జాజికాయతో తగ్గుతుంది. కాబట్టి దీన్ని వంటకాల్లో తరుచుగా వాడుతూ ఉండాలి. జాజికాయలోని యూజినాల్ అనే ఎసెన్షియల్ ఆయిల్ పంటి నొప్పిని తగ్గిస్తుంది. తేనె చేర్చి తయారు చేసిన జాజికాయ కషాయం వాంతులకు విరుగుడుగా పనిచేస్తుంది. జాజికాయ తినడం వల్ల పిత్తాశయం పనితీరు మెరుగై మధుమేహం అదుపులో ఉంటుందని ఎలుకల మీద చేపట్టిన ప్రయోగాల్లో తేలింది. కాబట్టి కేవలం మాంసాహార వంటకాలు, పిండివంటల్లోనే కాకుండా కూరల్లో, అల్పాహారాల్లో జాజికాయ వాడకం పెంచాలి. కషాయం రూపంలో, పాలతోకలిపి తీసుకుంటూ ఉండాలి.

## టొమాటో జ్యూస్‌తో ఎముకలు దృఢం

ప్రతిరోజు రెండు గ్లాసుల టొమాటో జ్యూస్ తాగితే ఎముకలు దృఢంగా మారడమే కాకుండా ఆస్టియోపోరోసిస్ దరిచేరకుండా ఉంటుంది. టొమాటోలో ఉండే లైకోపిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఎముకల దృఢంగా ఉండేలా చేస్తుందని కెనడాలోని యూనివర్సిటీ ఆఫ్ టొరంటోకు చెందిన శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనల్లో వెల్లడయ్యింది. 50 నుంచి 60 ఏళ్ళ మధ్య వయసున్న అరవై మంది మెనోపాజ్ దశ దాటిన మహిళలపై ఈ పరిశోధనలు నిర్వహించారు. ఇందులో భాగంగా వారి మెనూలో ఒక నెలరోజులపాటు టొమాటో, టొమాటోతో చేసిన ఇతర పదార్థాలను ఏమీ లేకుండా చేశారు. అప్పుడు వారి రక్తంలో అంటే ఎముక విరిగే సమయంలో విడుదలయ్యే ఎన్-టెలో పెప్టైడ్ అనే ఒకరకమైన కెమికల్ స్థాయిల్ పెరగడాన్ని గమనించారు. ఆ తరువాత వారికి వరుసగా నాలుగు నెలలపాటు 15 ఎంజీ లైకోపిన్ ఉన్న టొమాటోజ్యూస్ అందించారు. అప్పుడు మళ్లీ పరిశీలించగా ఎన్-టెలోపెప్టైడ్ లెవెల్స్ చాలావరకు తగ్గిపోయాయి. దీన్ని బట్టి టొమాటో తినడం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయని శాస్త్రవేత్తలు నిర్ధారించారు.


అత్యాధునిక వసతులతో స్వాగతం పలుకుతుంది

NV Ads Venkateswarao's
గ్రాండ్ అతిథి
AC ROOMS & BANQUETS

24 గంటలు లిఫ్ట్ ◆ బొటెక్ ఫంక్షన్‌హాల్స్ ◆
ఎగ్జిబిషన్ సేల్స్ హాల్ ◆ హాట్‌వాటర్ సౌకర్యం ◆
విశాలమైన ఎసి రూమ్స్ ◆

కె.జె.ఆర్. టవర్స్,
అష్టలక్ష్మిగుడి ఎదురు వీధి, కొత్తపేట, తెనాలి

Phones : 08644-222125, 222126, 83338 85226

